31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 12 అక్టోబర్ 2025 పేజీలు : 8

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో వరల్డ్ ఎక్స్పో 2025



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 11 :** విద్యార్థులకు సామాజిక అవగాహన చాలా అవసరమని మరియు వివిధ పోటీ పరీక్షలలో విజయం సాధించాలనుకునే వారికి సామాజిక అవగాహన చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో వినూత్నంగా నిర్వహించి నటువంటి అల్ఫోర్స్ వరల్డ్ ఎక్స్పో 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభించడానికి ముందు వారు ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక అవగాహన పెంపొందించడం లక్ష్యంగా వివిధ కార్యక్రమాలను పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్నామని మరియు విద్యార్థులలో దాగిన ప్రతిభను వెలిక తీయడానికై ప్రత్యేకమైన కార్యక్రమాలను అమలు పరచడమే కాకుండా విశేషంగా ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుందని వారు చెప్పారు. చాలామందికి

2లో











పోలీస్ అధికారి పై కేసుకు రంగం సిద్ధం ?

## మెట ఫండ్ కేసులో

# కీలక మలుపు...!



**చురకలు ప్రత్యేక కథనం,కరీంనగర్ అక్టోబర్ 10 :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సంచలనం రేపిన మెట ఫండ్ క్రిప్టో మోసం కేసు కొత్త మలుపు తిరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పోలీసులు చిన్నస్థాయి ఏజెంట్లను మాత్రమే పట్టుకోవడం, కానీ అసలు మాస్టర్ బ్రెయిన్లను మాత్రం ఇంకా బయటే తిరుగుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**గోవా ట్రిప్ ఆఫర్ నుంచి మోసం వరకు.!**

గత సంవత్సరం ఏప్రిల్‌లో కరీంనగర్‌కు చెందిన "భాస్కర్" అనే వ్యక్తి ద్వారా మెట ఫండ్ కంపెనీ జగిత్యాలకు ప్రవేశించింది. జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన కస్తూరి రాకేష్ అనే ఓ ఫోటోగ్రాఫర్ ఈ కంపెనీకి జగిత్యాలలో స్థానిక లింక్‌గా మారాడు. తన పరిచయాల ద్వారా ప్రముఖులు, వైద్యులు, వ్యాపారవేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు వంటి పలువురిని ఈ స్కీమ్‌లోకి లాగారు. "కేవలం ?90 వేల పెట్టుబడి పెడితే గోవా ట్రిప్!" "?4.50 లక్షలు కడితే సింగపూర్ టూర్!" అని ఆకర్షణీయమైన ఆఫర్లతో నమ్మబలికారు. తరువాత "పెట్టిన డబ్బు మూడు రెట్లు వస్తుంది" అని చెప్పి, చాలామంది అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారు. అయితే చివరికి మూడు రెట్లు కాదు ఒక్క రూపాయి కూడా తిరిగి రాలేదు..!

**యం ఎఫ్ పి కాయిన్స్‌తో రెండో దఫా మోసం.!**

కంపెనీ నష్టాల్లో ఉందని చెప్పి పెట్టుబడిదారులకు యం. ఎఫ్. పి కాయిన్స్ ఇస్తామని ప్రకటించింది. "ఈ కాయిన్స్‌ను కాయిన్‌స్టోర్ ఎక్స్ఛేంజ్లో అమ్ముకోవచ్చు" అని చెప్పి మరొకసారి నమ్మించారు. కానీ

-2లో

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

- పేద మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా సీఎం సహాయ నిధి
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 11:** సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని, పేద మధ్య తరగతి సీఎం సహాయ నిధి ద్వారా ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలోని మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో పట్టణానికి చెందిన 55 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 15 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తూ నిధులు కేటాయిస్తున్నామని, రాష్ట్రంలోనే అత్యధిక ఈజిఎస్, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు జగిత్యాలకు మంజూరు అయ్యాయన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా 14 పల్లె దవాఖానలు జగిత్యాల కు మంజూరు కాగా ప్రారంభించామన్నారు. నాణ్యమైన వైద్యం పేద మధ్యతరగతి ప్రజలకు అందుతుందని, సీఎం కేవంత్ రెడ్డితో కలిసి పనిచేస్తూ జగిత్యాలకు అభివృద్ధి చేస్తానన్నారు. రూ.5 కోట్ల నిధులతో మహిళలకు ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం చేపట్టామని, టిఆర్నగర్ లో రూ.5కోట్ల తో ఏటిసి కేంద్రం నిర్మాణం పూర్తి చేసి,రూ. 40 కోట్లతో మిషనరీ ఏర్పాటు,తరగతులు కూడా జరుగుతున్నాయన్నారు. రాజకీయాలకు అతీతంగా జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికోసం కృషి చేస్తున్నామని, చల్ గల్

2లో

## ప్రభుత్వాలు ఆరుతడి పంటలను ప్రోత్సహించాలి

- పప్పు దినుసులు, నూనె గింజలకు రూ.1000 ప్రోత్సహకం అందించాలి
- కోతల బెడద తగ్గించేందుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి
- మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 11:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని, పప్పు దినుసులు,నూనె గింజలకు రూ.1000 ప్రోత్సహకం అందించాలని, కోతల బెడద తగ్గించేందుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంటల మార్పిడి, ఆరుతడి పంటల సాగు చేపట్టాలంటే కోతుల బెడద నివారణతో పాటు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతాంగానికి కోతుల బెడద గురించి గతంలో శాసనసభ, శాసనమండలిలో చర్చించామని గుర్తు చేశారు. ప్రధాన మంత్రి ధన్, ధాన్య కృషి యోజన భవిష్యత్తు కార్యాచరణ రూపొందించాలని, రసాయనిక ఎరువులు, పురుగుల మందుల వాడకం తగ్గించాలని, సేంద్రీయ ఎరువులతో సాగు చేయాలని చెప్పడం హర్షణీయమన్నారు. కోతుల బెడదకు ఆయిల్ ఫాం సాగు చేయాలని చెబుతున్నారని, చిన్నరైతుకు ఆయిల్ ఫాం సాగు ఎలా సాధ్యమని, కోతుల బెడద నివారణపై దృష్టి

2లో

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో వరల్డ్ ఎక్స్పో 2025

**మొదటి పేజీ తరువాయి...**

ప్రపంచంలోని దేశాల గురించి అవగాహన ఉండకపోవడం చాలా విచారకరమని మరియు వారికి కేవలం వారు కేవలం పరిమిత సంఖ్యలో మాత్రమే వివిధ దేశాల గురించి చెప్పగలుగుతారని అభిప్రాయపడ్డారు .విద్యార్థులకు ప్రపంచంలోని అన్ని దేశాలలో అమలుపరుస్తున్నటువంటి వివిధ విధానాలు, విద్యా విధానాలు, రాజకీయ పద్ధతులు, బోధనా పద్ధతులు ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు, ఆహారపు అలవాట్లు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల గురించి చాలా చక్కగా వర్ణించడం జరిగినదని వారు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటు వంటి మన ప్రపంచం – మన అద్భుతం – మన జీవితం నాటిక చాలా ఆసక్తిపరచింది.ప్రాంగణంలో వివిధ దేశాలకు సంబంధించినటువంటి వివిధ రకాల వస్తువులతో చాలా అందంగా అలంకరించారు.మన భారతదేశం, అమెరికా, రష్యా జపాన్, దుబాయ్, పారిస్, లండన్, చైనా, తదితర దేశాల గురించి ఆలోచింప చేసే విధంగా చెప్పారు.పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా చక్కటి కార్యక్రమాలు రూపొందిస్తున్న యజమాన్యానికి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు మరియు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలకు చేయూతనిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు & విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం



**మొదటి పేజీ తరువాయి...**

వాలంతరి క్షేత్రం దగ్గర రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ మంజూరు అయిందన్నారు. రూ.20 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ హాస్పిటల్ పూర్తి అయిందని, త్వరలో ప్రారంభం కానుందన్నారు. రూ.203 కోట్ల తో జగిత్యాలకు నూతన ఆసుపత్రి మంజూరు అయిందన్నారు. చెరువు బాగుంటేనే రైతులు, ప్రజలు బాగుంటారని, జగిత్యాల నియోజకవర్గం లో చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయటం జరిగిందని, ఇంకా రానివారికి కూడా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం కల్పిస్తామన్నారు. త్వరలోనే ఎంపికైన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు ఆడువాల లక్ష్మణ్,బాలే శంకర్, కాజా మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు ఆరుతడి పంటలను ప్రోత్సహించాలి

**మొదటి పేజీ తరువాయి...**

కేంద్రీకరించాలన్నారు. ఈ ప్రమాదాన్ని నివారించేందుకు చర్యలు చేపట్టకపోతే వ్యవసాయ సాగు కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందన్నారు. కోతుల పునరుత్పత్తి నిలిపి వేసేలా ప్రతి జిల్లాలో స్టెరిలైసేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రాబోయే ఆర్థిక సంవత్సరం నుండి రైతులు పంట సాగుల రక్షణ కోసం పంట చుట్టూ సోలార్ ఫెన్సింగ్ పై 50 శాతం రాయితీ ఇవ్వాలన్నారు. రసాయనిక ఎరువుల అధిక వినియోగంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించేందుకు ఇంటి అవసరాల కోసం సేంద్రీయ సాగు చేపడుతున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతాంగానికి అండగా నిలిచేలా రసాయనిక ఎరువులు ఇస్తున్న రాయితీలను సేంద్రీయ ఎరువులకు ఇవ్వాలని, ఆరుతడి పంటలను ప్రోత్సహించే విధంగా పప్పుదినుసులు, నూనెగింజలపై క్వింటాలు రూ.1000 ప్రోత్సహాకం కల్పించాలన్నారు. 2004లో మాజీ సీఎం వైఎస్సార్ ఆరుతడి పంటలను ప్రోత్సహించే విధం అప్పుడు క్వింటాలు రూ.200 ప్రోత్సహకం అందించాలని గుర్తు చేశారు. ఈవిషయాలపై ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులకు లేఖ రాస్తానని పేర్కొన్నారు.

# మెట ఫండ్ కేసులో కీలక మలుపు...!

**మొదటి పేజీ తరువాయి...** ఆ కాయిన్స్‌కు విలువ లేకపోవడంతో బాధితులు మరోసారి మోసపోయారు.

**ప్రముఖులు బాధితులే కానీ మౌనం వహించారు..!**

ఈ మోసంలో పెట్టుబడులు పెట్టిన వారిలో పలువురు ప్రభుత్వ ఉద్యోగులు, వైద్యులు, వ్యాపారవేత్తలు ఉండటంతో,వారిలో చాలా మంది బహిరంగంగా ఫిర్యాదు చేయకుండా మౌనం వహించారు.అయితే, కొడిమ్యాల గ్రామానికి చెందిన వసంత అనే మహిళ ధైర్యంగా ఫిర్యాదు చేయడంతో,పోలీసులు కస్తూరి రాకేష్,తిరుపతి రెడ్డి, రాజులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.కాగా మరో ఇద్దరి పై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

**మాస్టర్ బ్రెయిన్ వరాల లోకేష్!**

ఇన్వెస్టిగేషన్‌లో షాకింగ్ వివరాలు బయటపడ్డాయి. మెట ఫండ్ కంపెనీ స్థాపకుడు వరాల లోకేష్, హైదరాబాద్‌కు చెందిన ఈ వ్యక్తి కరీంనగర్ వ్యాపారులతో చేతులు కలిపి వ్యాపారం మొదలుపెట్టాడు. తన ప్రాపర్టీలను మోర్టేజ్ చేశానని చెప్పి నమ్మకాన్ని పొందాడు.కరీంనగర్ నుంచి జగిత్యాల వరకు పెట్టుబడులు సేకరించి, కోట్ల రూపాయలతో ఇప్పటికే పరారీలో ఉన్నాడని సమాచారం.

**బాధితుల డిమాండ్ పెద్ద చేపలపై చర్యలు తీసుకోండి..!**

పోలీసులు చిన్న ఏజెంట్లను అరెస్ట్ చేసినా, అసలు మోసగాళ్లు, ప్లాన్ వేసిన కీలక వ్యక్తులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బాధితులు ప్రశ్నిస్తున్నారు."మమ్మల్ని నమ్మించి మోసం చేశారు. మా కష్టార్జిత డబ్బు గాల్లో కలిసిపోయింది,"అని ఒక బాధితుడు వాపోయాడు.

**ఇంకా ఎవరెవరికి తాకుతుందో..?**

మెట ఫండ్ మోసం కేసు విచారణ కొనసాగుతోంది. అసలు తిమింగలం ఎవరో బయటపడతాడా..? లేదా ఈ కేసు కూడా ఇతర క్రిప్టో మోసాల్లా మాయమవుతుందా..? అన్న ప్రశ్నలు ఇప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అంతా చర్చనీయాంశంగా మారాయి.

ఉమ్మడి జిల్లా కు చెందిన పోలీస్ శాఖ కు చెందిన ఓ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి కూడా ఈ వ్యాపారం లో కొన్ని లక్షలు పెట్టుబడి పెట్టడమే కాకుండా కొంతమంది డిపాజిటర్ల నుండి డిపాజిట్లు సేకరించగ , డిపాజిట్ల విషయం లో నిలదీయగా స్పందించక పోవడంతో పోలీస్ అధికారులను ఆశ్రయించగా ఉన్నత స్థాయిలో ఈ వ్యవహారం పై విచారిస్తున్నట్లు తెలిసింది. సదరు పోలీస్ అధికారి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రం తో పాటు, జగిత్యాల జిల్లా కేంద్రం లో ఇన్స్పెక్టర్ గా పని చేసి ప్రస్తుతం ఉమ్మడి జిల్లా పరిధిలోని మరో జిల్లా కేంద్రం లో ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. అయితే రెండు జిల్లాల పోలీస్ ఉన్నతధికారులు సదరు ఇన్స్పెక్టర్ పై కేసు నమోదు గూర్చి న్యాయ సలహాలు తీసుకుంటన్నట్లు సమాచారం.

**క్రిప్టో మోసాల గుట్టు విప్పుతున్న చురకలు ౦ ప్రతి రోజు కొత్త కథనాలు..!**

## సమాచార హక్కు చట్టం

# అవినీతికి అడ్డుకట్ట వేసిన విప్లవం

**అక్టోబర్ 12...సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిన రోజు...**




భారత ప్రజాస్వామ్య చరిత్రలో పారదర్శకత, జవాబుదారీ తనాన్ని బలపరుస్తూ ప్రజలకు పాలనపై ప్రశ్నించే అధికారం కల్పించిన చట్టం సమాచార హక్కు చట్టం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్న మౌలిక సూత్రానికి న్యాయం చేస్తూ, ఈ చట్టం దేశ ప్రజలకు ఒక విప్లవాత్మక సాధనంగా మారింది. భారత పార్లమెంటు ఆమోదంతో రూపొందిన ఈ చట్టం 2005 జూన్ 15న రాష్ట్రపతి ఆమోదం పొందగా, 120వ రోజు అయిన అక్టోబర్ 12, 2005న దేశవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చింది. ఆ రోజు భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఓ నూతన అధ్యాయంగా నిలిచి పోయింది.సమాచార హక్కు చట్టం పుట్టుక వెనుక ప్రజా ఉద్యమాల సుదీర్ఘ పోరాటం ఉంది. రాజస్థాన్ రాష్ట్రంలో మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ (%వీఖూా%) వంటి సామాజిక సంస్థలు ప్రభుత్వ ఖాతాల పారదర్శకత కోసం చేసిన పోరాటం ఈ చట్టానికి పునాది వేసింది. "ప్రభుత్వం ప్రజల సొమ్ముతో నడుస్తుంది, కాబట్టి ప్రజలకు లెక్క చెప్పాల్సిందే" అనే నినాదంతో ప్రారంభమైన ఆ ఉద్యమం దేశవ్యాప్త చైతన్యానికి దారితీసింది. చివరికి యూపీఏ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమాచార హక్కు బిల్లును రూపొందించి పార్లమెంటులో ఆమోదింప జేసింది.ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యం... ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకతను, బాధ్యతను పెంచడం. ప్రభుత్వ నిర్ణయాలు, ఫైళ్లు, కాంట్రాక్టులు, టెండర్లు, ఖర్చులు వంటి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచడం ద్వారా అవినీతి తగ్గించడం, ప్రజా నిధుల వినియోగాన్ని సక్రమంగా పర్యవేక్షించడానికి ప్రజలకు అవకాశం కల్పించడం దీని లక్ష్యం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) కింద పౌరులకు ఇచ్చిన మాటల స్వేచ్ఛలో భాగంగానే సుప్రీంకోర్టు సమాచార హక్కును మౌలిక హక్కుగా పరిగణించింది.సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రతి పౌరుడికి ప్రభుత్వం నుండి సమాచారాన్ని అడిగే చట్టబద్ధ హక్కు ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ నియంత్రణలో ఉన్న అన్ని సంస్థలు ప్రజలకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత వహించాలి. దరఖాస్తు లిఖిత పూర్వకంగా లేదా ఆన్‌లైన్ ద్వారా సమర్పించవచ్చు. సాధారణంగా సమాచారం ఇవ్వడానికి 30 రోజులు గడువు ఉంటే, జీవితం లేదా స్వేచ్ఛకు సంబంధించిన అంశాల్లో 48 గంటల్లోపే సమాధానం ఇవ్వాలి.

సమాచారం ఇవ్వడంలో జాప్యం జరిగితే లేదా నిరాకరించినట్లయితే సంబంధిత అధికారిపై రోజుకు రూ.250 చొప్పున జరిమానా విధించే అవకాశం చట్టంలో ఉంది.ఈ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రజలు దీన్ని శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగించారు. రేషన్ కార్డులు, పింఛన్లు, రోడ్లు, భూముల రికార్డులు, విద్యా నియామకాలు, స్థానిక సంస్థల ఖర్చులు వంటి అనేక అంశాల్లో పౌరులు సమాచారాన్ని కోరారు. అనేక అవినీతి ఘటనలు వెలుగులోకి వచ్చాయి. మహారాష్ట్రలో భూసంబంధిత అవినీతి కేసులు, ఢిల్లీలో పాఠశాల భవనాల నిర్మాణంలో జరిగిన మోసాలు, బడ్జెట్ వినియోగాల్లో గోప్యతల ఉల్లంఘనలు ఈ చట్టం ద్వారానే బహిర్గతమయ్యాయి. ప్రజల చేతుల్లో ఈ చట్టం నిజమైన ప్రజాస్వామ్య పరికరంగా మారింది.చట్టం అమలుకు సంబంధించి కేంద్ర సమాచార కమిషన్ రాష్ట్ర సమాచార కమిషన్లు ఏర్పాటు చేయబడ్డాయి. సమాచారం ఇవ్వని అధికారులను ప్రశ్నించడం, ప్రజల పిటిషన్లను విచారించడం వీటి బాధ్యత.

తొలి కేంద్ర సమాచార కమిషనర్ వాజహత్ హబీబుల్లా కాగా, అనేక రాష్ట్రాల్లోనూ ఇలాంటి కమిషన్లు ఏర్పాటయ్యాయి. ఈ కమిషన్లు పౌరుల హక్కులను కాపాడడంలో, ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకతను తీసుకు రావడంలో విశేష పాత్ర పోషించాయి.2019లో చట్టంలో జరిగిన సవరణలతో కమిషనర్ల పదవీకాలం, వేతనాల నిర్ణయాధికారం కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వబడింది. ఈ మార్పులు పారదర్శకతను బలహీన పరిచే అవకాశం ఉందన్న విమర్శలు వ్యక్తమయ్యాయి. అయినప్పటికీ సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఇంకా ప్రభావవంతమైన సాధనంగానే ఉంది. అయితే దాని వినియోగం తగ్గిపోవడం, సమాచారం ఇవ్వడంలో ఆలస్యం, కొన్నిసార్లు సమాచారం కోరిన వ్యక్తులపై దాడులు జరగడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయి.సమాచార హక్కు చట్టం కేవలం ఒక చట్టం మాత్రమే కాదు, అది ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు. ప్రభుత్వ కార్యకలాపాలపై ప్రజల కంటిచూపును నిలబెట్టే వ్యవస్థ ఇది. ప్రజాస్వామ్యం సజీవంగా ఉండాలంటే ప్రతి పౌరుడు ఈ చట్టాన్ని తెలుసుకొని వినియోగించాలి. అక్టోబర్ 12, 2005న భారత ప్రజాస్వామ్యం మరింత బలపడిందిబీ ప్రజల చేతిలో ఒక పెన్నుతో సత్యాన్ని వెలికితీసే శక్తి అప్పగించబడిన రోజు అది.

-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494

# గ్రామీణ స్థాయిలో ఓటుచోరి సంతకం ప్రచారం కార్యక్రమం

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (11) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇటీవల ఓటుచోరి సంతకం ప్రచారం కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ స్థాయిలో నిర్వహిస్తోంది ఈ ప్రచారం ద్వారా, ఏఐసీసీ పిలుపు మేరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి, ఓట్ల దొంగతనాన్ని నిరోధించడానికి ప్రజల్లో అవగాహన పెంచడం, సంతకాలు సేకరించడం ద్వారా నిరసనను వ్యక్తం చేస్తున్నారు.పార్టీ ప్రవేశ పెట్టిన ప్రధాన అంశాలు రాష్ట్ర కాంగ్రెస్ అధికార పార్టీగా ఉన్నందున కృషి మరింత బలంగా సాగుతోందిబీ ప్రతి జిల్లాలో అభ్యర్థుల ఎంపిక, కార్యకర్తల ఆర్గనైజేషన్,గ్రామస్థాయి వరకు పునాది వేయడం జరుగుతోంది. ఓటుచోరి సంతకం ప్రచారం మిస్సన్‌లో పర్యవేక్షణ, పారదర్శకత, మరియు ప్రజలతో ప్రత్యక్ష సంభాషణకు కాంగ్రెస్



నాయకులు స్పెషల్ పురోగమిస్తున్నట్లు సమాచారం.పార్టీ కమిటీలు, పీఏసీ సమావేశాలు, సంతకాల సేకరణ యుద్ధం వంటి కార్యక్రమాలు గత కొన్ని రోజులుగా ప్రారంభమయ్యాయి. ప్రజల కు సందేశంమన ఓట్ల దొంగతనాన్ని ఆపండి అనే గొప్ప అర్థంతో, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓటుచోరి ప్రచారం ద్వార ప్రతి ఓటు విలువైనదని, ప్రజాస్వామ్య రక్షణకై ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని,ఓట్లు దొంగతనం అరాచకాన్ని అడ్డుక్షోలని పిలుపు జారీ చేస్తున్నారు ఇప్పటికే తెలంగాణలో గ్రామస్థాయిలో మరియు జిల్లాల్లో కమిటీల అభివృద్ధి, కార్యకర్తల సామర్థ్యాన్ని పెంచడం,అలాగే ఓటు చోరీకు వ్యతిరేకంగా అవగాహన ప్రచారం కాంగ్రెస్ కోణంలో కీలక కార్యక్రమంగా కొనసాగుతోంది.గత రెండు రోజులుగా జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్,తిమ్మపుర్ తండ,ఫకిర్ కోండాపుర్,యామపుర్,వేములకుర్తి, బర్దిపుర్,ములరాంపుర్,ఎర్దండి, కోమటికోండాపుర్,వర్షకోండ, డబ్బ, అమ్మకపెట్,ఎర్రపుర్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈమేరకు ప్రతులను మండల కాంగ్రెస్ కమిటీ కీ అందచేశారు.ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి,మాజీ ఎంపిపి నెరెళ్ళ దేవేంధర్,పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కాశిరెడ్డి బస్కర్ రెడ్డి,దుదిగాం గంగాధర్,క్యాతం తిరుపతి రెడ్డి,దేశెట్టి జివన్,తరి రామనుజం,పల్లె నాగేష్,సంగని మారుతి,లింగపెళ్ళి గంగాధర్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో ఆర్ఆర్ఎస్ పద్ సంచలన్

**చురకలు విలేకరి, ధర్మపురి, అక్టోబర్ 11 :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం ధర్మపురి పట్టణంలో సంఘ స్వయం సేవకులు పద సంచలన్ నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని గాంధీ విగ్రహం నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ మీదుగా తెలుగునాడ బ్రాహ్మణ సంఘం మీదుగా దేవాలయము నంది కూడలి నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి నుండి హనుమాన్ వాడ కాసెట్టివాడ నుండి శివాజీ విగ్రహం నుండి నంది కూడలి గాంధీ కూడలిని కలుపుకొని న్యూ టీటీడీ కళ్యాణ మండపం వరకు అన్ని ప్రధాన రహదారుల మీదుగా స్వయం సేవకుల సద సంచలన్ సాగింది.





సంఘ వందేళ్ల పండగ వేల స్వయంసేవకుల్లో ఉత్సాహాన్ని మరియు రాబోవు రోజుల్లో సమాజంలో చేయబోయే విస్తృతమైన పనులు ప్రతి గృహాన్ని కలిసి సంఘ ఆలోచనని తెలియజేస్తే జనజాగరణ కార్యక్రమం, 100 సంవత్సరాల కార్యక్రమంలో సంఘ సేవ సమరసత అసమానతల రూపుమాపడం స్వదేశీ లాంటి కార్యక్రమాల వల్ల చైతన్యం తీసుకురావడం జరిగిందని సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగు లక్ష్మీ నరహరి, సంగి నరసయ్య నేరెళ్ల తిరుపతి నూతికట్ల సత్యం మహేందర్, గనవేశ దారి స్వయం సేవకులు పాల్గొన్నారు.

# వృద్ధుల్లో మనోనిబ్బరం నింపేందుకు అవగాహన సదస్సులు

**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 11 :** వృద్ధుల్లో మనో నిబ్బరం నింపేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసో సియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వృద్ధుల్లో ఆత్మహత్య ల నివారణ-పిల్లల భాధ్యత అనే అంశం పై అవగాహన సదస్సు నిర్వహించి పలు అంశాలను వివరించారు. రాష్టం లో వృద్ధులు ఎక్కడ ఆత్మ హత్యలు చేసుకున్నా వెంటనే విచారణ జరిపించాలన్నారు. తల్లిదండ్రులైన వృద్ధులు ఆత్మహత్యలకు పాల్పడకుండా పిల్లలు భాధ్యత వహించాల న్నారు. స్వంత ఇంటిలో నుంచి గెంటి వేయడం, వృద్ధులను వసతి గృహాల్లో, అనాధ శరణాలయాల్లో చేర్పించడం, ఆస్తులను



బలవంతంగా, మాయ మాటలతో రిజిస్ట్రేషన్ చేయించుకొని కూడా పోషించక పోవడం తోనే తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని వాటి నివారణకు సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర అధ్యక్షులు పి. నర సింహా రావు సూచనల్తో రాష్ట్ర వ్యాప్తముగా జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో అవగాహన సదస్సు లు నిర్వహిస్తున్నామన్నారు. వృద్ధుల్లో ఆత్మహత్యల నివారణకు జిల్లా, డివిజన్ కేంద్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మానసిక వైద్యులను నియమించాలని కోరారు.ఈ సదస్సులో మాజీ మున్సిపల్ చైర్మన్ జీ. ఆర్. దేశాయ్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాతం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, కౌన్సిలింగ్ అధికారులు పీ. సీ. హన్మంత్ రెడ్డి, విఠల్, పట్టణ అధ్యక్షులు మానాల కిషన్, యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు ధోనూరి భూమాచారి, కస్తూరి శ్రీమంజరి, గంగము జలజ, కరుణ తది తరులు పాల్గొన్నారు.

## ముజాహిద్ హుస్సేన్‌కు సన్మానం



**చురకలు విలేఖరి,హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 11 :** హుజురాబాద్ పట్టణంలో శనివారం నాడు ఎం ఎం భవనములో కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మజీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు జగిత్యాల్ జిల్లా కోరుట్ల ఈద్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ అసార్ తో పాటు మహమ్మద్ అబ్దుల్ అఫ్రోజ్ మహమ్మద్ అబ్దుల్ మాలిక్ మహమ్మద్ బద్రుద్దీన్ మహమ్మద్ ముజీబ్ ఆధ్వర్యంలో మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కు శాల్వాకు పూలదండ స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు మక్కా మదీనాలో అందరి కొరకు ప్రార్థన చేశాను అందరు బాగుండాలని ఆరోగ్యంగా ఉండాలని సుఖసంతోషాలతో అందరూ చిరునవ్వులతో ఎల్లప్పుడూ ఉండాలని ప్రత్యేక మక్కా మదీనాలో మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ దువా చేశారు కోరుట్ల ఈద్గా అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ అసర్ మాట్లాడుతూ అంత కొన్ని సంవత్సరాలు నుండి కరీంనగర్ ఉమ్మడి జిల్లా లో మస్జీద్ ఈద్గా కబ్రుస్థాన్ ల కొరకు ఎంతో మంచిగా సుదీర్ఘమైన పోరాటాలు చేసి ముస్లింల సమస్యల పరిష్కారం కొరకు ఎంతో కృషి చేసిన మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మక్కా మదీనా ఉమ్రా చేసి 24 రోజుల తర్వాత సౌదీ అరేబియా నుండి ఇండియాకు తమ సొంత గ్రామం హుజురాబాద్ చేరుకున్నందుకు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజే స్తున్నారు ఇక ముందు కూడా ముస్లింల సంక్షేమం కొరకు ముస్లింల ఉన్న సమస్యలు పరిష్కారం కొరకు ఇంకా మంచిగా కృషి చేయాలని కోరుట్ల ఈద్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ అసర్ అన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎఎంసి చైర్మన్ సబేరా భేగం

**-సంఘ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 11 :** ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కిషన్ దాస్ పేట, కోరుట్ల పేట వరి దాన్యం కేంద్రాలను ఏఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగం,చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి,డిసిఎస్ఓ చంద్ర ప్రకాష్,డిసిఓటి.రామకృష్ణలు శనివారం ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్లో అమ్మి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర గ్రేడ్ కు 2389/-, గ్రేడ్ - B 2369/- పొందాలని దళారులను నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు:దొమ్మటి నర్సయ్య నేవూరి వెంకట నరసింహారెడ్డి, గంధ్ర ప్రభాకర్ రావు, ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాం రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ గంట లక్ష్మి బుచ్చ గౌడ్ నాయకులు షేక్ గౌస్, కోరుట్లపెట్ మాజీ సర్పంచ్ మేడిపల్లి దేవానందం, మెండే శ్రీనివాస్, చెన్ని బాబు, సింగరపు మధు, ఎడ్ల రాజకుమార్, రైతులు అల్లం దేవయ్య, బాధ శ్రీనివాస్, తిరుపతి,పద్మా రెడ్డి, దేవరెడ్డి వెంకట్ రెడ్డి, బిక్ష పతి, సల్వాల శ్రీనివాస్, మంకెన చంద్రం, సందుపట్ల రాజిరెడ్డి, నారాయణ, బాలయ్య, నాగిరెడ్డి,సంఘ సెక్రటరీ కిషోర్ కుమార్, సంఘ సిబ్బంది బురుక ఎల్లం, చందనం రాఘవేందర్, నాగవేణి శ్రీ బాబు, చిందు శ్రీనివాస్, సేంటర్ ఇంచార్జి రవీందర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ కుంచెలో....అద్భుత చిత్రాలు

**-10 జిల్లాలలో అశోక్ చిత్రాలు**
**-చిత్రకళతో ముందుకు సాగుతున్న అశోక్**
**-చిత్రకళా రంగంలో రాణిస్తున్న తపాలా ఉద్యోగి**









**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆక్టోబర్ (11) :** గలగల పారే గోదావరి.. అడవి అందాలు. పచ్చిక రైళ్లు అమ్మ ప్రేమ. మహాత్ముల చిత్రాలు, చైతన్యం కల్గించే కుంచె నుంచిజాలు వారుతాయి. ప్రస్తుత బిజీ బిజీ జీవితంలో అందమైన ప్రకృతి అందాలను ఆస్వాదించే ఓపిక, తీరికఎంతో మందికిలేదు. ఇలాంటి తరుణంలో ప్రకృతి అందాలను రమణీయంగా చిత్రీకరిస్తూ కనులవిందు చేస్తున్నాడో కళాకారుడు. వృత్తిరీత్యా తపాలాశాఖలో బంట్రోతు అయినా కళలపై ఉన్న మక్కువతో చిన్నవాటి నుండి చిత్రలేఖనంపై ఆసక్తి పెంచుకొని కళాసేవ చేస్తూ తరిస్తున్నాడు. అశోక్ చేసేది చిన్నఉద్యోగమైనా కళల పట్ల అతడికి గల ఆసక్తి అతడిని నలుగురిలో ప్రత్యేకంగా నిలబెడుతోంది. చేసే పనిని శ్రద్ధగా చేస్తే చక్కగా.ఉంటుంది. ఇష్టంతో చేస్తే అందంగా ఉంటుంది.అంతటి అందాలను ఇష్టంతో సృష్టిస్తున్నాడు.అతడు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన కోటగిరి అశోక్ తన చిన్నతనం నుండి చిత్రలేఖనంపై ఇష్టం పెంచుకున్నాడు. అశోక్ కు చిత్రలేఖనంపై ఉన్న ఇష్టాన్ని చూసిన అతని తల్లి కోటగిరి రామక్క, తండ్రి కోటగిరి రాములు ఎంతగానో ప్రోత్సహించారు. ప్రోత్సాహంతో చిత్రాలు గీయడంలో ఆరి తేరాడు.ఇంటర్ వరకు చదివిన అశోక్ ప్రస్తుతం తపాలా బంట్రోతుగా పనిచేస్తూ యామాపూర్,వేములకుర్తి గ్రామాలకు చెందిన ఉత్తరాలను మండల కేంద్రం ఇబ్రహీంపట్నం తీసుకెళ్లి మరలఆయా గ్రామాలకు తెచ్చి ఇచ్చేవాడు. తీరిక సమయంలో దేవలయ గోడలు,పేపర్లు,క్యాన్ వేస్ పెపర్ లు, కోడిగుడ్డు తదితర వాటిపైనచిత్రాలను అశోక్ గీస్తారు.

**దేవాలయ గోడలపైన చిత్రాలు...**

కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, నిజామాబాద్,కామరెడ్డి,అదిలాబాద్, నిర్మల్ జిల్లా లోని పలు గ్రామలతో పాటు ఇబ్రహీంపట్నం మండలం లోనే కాకుండా కోరుట్ల,గుమ్మిరాల్, మెట్ పల్లి,మల్లాపూర్ తదితర ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని దేవాలయాల గోడలపై అశోక్ గీసిన చిత్రాలను చూస్తే మనసుకు ప్రశాంతత చేకూరుతుంది. గీసిన చిత్రాలను చూసిన ప్రజాప్రతినిధులు, అధికారులు సైతం తమ కార్యాలయంలో ఆసక్తిగా చిత్రాలుగీయించుకున్నారు. అశోక్ కుచె నుంచి.జాలువారిన మహాత్మగాంధీ, మదర్ థెరిస్సా,డాక్టర్ బిఆర్ అంబేద్కర్,చాచా నెహ్రూ, చాకలి ఐలమ్మ,చిన్నజీయర్ స్వామి.నర్తకి, వంద నోటుపై లక్ష్మీదేవి, ఆంజనేయస్వామి, దుర్గాదేవి లాంటి చిత్రాలనే కాక రాజకీయ నాయకుల చిత్ర లు వివిధ ప్రభుత్వ,దేవాలయాల గోడలపై దర్శనమిస్తాయి.

**పల్లె అందాలు మరింత అందంగా....**

పల్లెసీమ అందాలను వివరించే పలు చిత్రాలు,తల్లిబిడ్డల బంధం,గల గల పారే సెలయేర్లు, ఎడ్లబండిపై వెళ్లే రైతు కూలీలు, గీత కార్మికవృత్తిని తలపించే చిత్రాలు గీసి పలువురి మన్ననలు పొందుతున్నాడు.

**అవార్డులు,ప్రశంసలు..**

అశోక్ చిత్రాలకు 2013 సం.లో ఉగాదిపురస్కారాల్లో జగిత్యాల జిల్లా గావలోకిల సంస్థ ఆధ్వర్యంలో చిత కళాబ్రహ్మ అవార్డును అందుకున్నాడు. అంతేగాకుండా 2014 సం.లో జూన్ 4న తెలంగాణ ఆవిర్భావదినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ ఆర్టిస్టుగా ప్రశంసాపత్రాన్ని అప్పటి కోరుట్ల ఎమ్మెల్యే,ప్రస్తుత భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విధ్యాసాగర్ రావు చేతుల మీదుగా,పలువురి అదికారుల,గ్రామలలో సన్మానాలు చేయించుకున్నాడు.





**రక రకాల ఆర్ట్స్ చేయడం..**

సాధారణంగా అశోక్ గత కొంత కాలంగా అయిల్పెయింట్ బ్రష్తో పాటు, కలర్ పెన్సిళ్లు,పెన్నులతో పలు చిత్రాలు ఆర్ట్ చేస్తూ తనకు తానే సాటిగా నిలిచి చిత్రాలకు జీవం పోస్తున్నాడు.

**రాష్ట్రస్థాయి గుర్తింపే లక్ష్యం...**
**చిత్రకారుడు కోటగిరి అశోక్**

చిన్ననాటి నుండి ఉన్న చిత్రలపై ఉన్న ఆశతో కొన్ని వందల బొమ్మలను వేశాను, మండల,జిల్లాస్థాయిలో పలుసార్లు నా బొమ్మలను ప్రదర్శించారు. ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో నేను వేసి పెయింటింగ్ కు మంచి గుర్తింపు రావాలనే లక్ష్యంగా పని చేస్తున్నాను. మిత్రుల సహకారంతో ముందు కు సాగి మరింత గుర్తింపు వచ్చే ల పనిచేస్తా.





## భారత రాజకీయ న్యాయ వేదికపై ఓ మానవతా విప్లవం... డాక్టర్ లోహియా జీవితం

**-అక్టోబర్ 12... డాక్టర్ రామ్ మనోహర్ లోహియా వర్ధంతి**

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్

డాక్టర్ రామ్ మనోహర్ లోహియా 1910 మార్చి 23న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఫైజాబాద్ జిల్లా, అక్బర్పూర్ గ్రామంలో జన్మించారు. మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన ఆయన చిన్ననాటి నుంచే సమాజంలో ఉన్న అసమానతలు, పేద ప్రజల కష్టాలు, అన్యాయ పరిస్థితులు ఆయన మనసును కదిలించాయి. సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేయాలన్న సంకల్పం చిన్నతనంలోనే ఆయనలో బలపడింది. విద్యాభ్యాసంలో అసాధారణ ప్రతిభ కనబరచిన లోహియా, భారత రాజకీయ, ఆర్థిక వ్యవస్థలపై లోతైన అవగాహన పెంపొందించుకున్నారు. జర్మనీలో ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ పూర్తి చేసి, యూరోపియన్ సామాజిక సిద్ధాంతాలపై విశేష పట్టు సాధించారు. అక్కడి సామాజిక, ఆర్థిక చైతన్య ఉద్యమాల నుంచి ఆయనకు స్ఫూర్తి లభించి, దేశానికి ఒక ప్రగతిశీల నాయకుడిగా అవతరించడానికి దారితీసింది.లోహియా గారి రాజకీయ ప్రవేశం భారత స్వాతంత్ర్య ఉద్యమం ద్వారానే ఆరంభమైంది. 1930-40ల మధ్య గాంధీ సత్యాగ్రహాలు, నిరసనలు, జైలు పోరాటాల్లో ఆయన చురుకుగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉద్యమకారుడిగా ఆయన చూపిన ధైర్యం, త్యాగం విశేషమైనవి. భారత యువతలో రాజకీయ చైతన్యాన్ని రగిలించడం, స్వాతంత్ర్యం కోసం వారిని ప్రేరేపించడం ఆయన ప్రధాన ధ్యేయంగా మారింది. విదేశాల్లో నేర్చుకున్న సామాజిక ఆర్థిక సిద్ధాంతాలను భారతీయ పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేసి, పేదలు, రైతులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో కృషి చేశారు.స్వాతంత్ర్యం అనంతరం లోహియా గారు భారత రాజకీయ రంగంలో సామాజిక సమానత్వం, ఆర్థిక న్యాయం, పేదల సంక్షేమం వంటి అంశాలను ముందుకు తెచ్చారు. నెహ్రూ ప్రభుత్వ విధానాలపై ఆయన గట్టి విమర్శలు చేశారు. ప్రజల సంక్షేమాన్ని కంటే ప్రభుత్వ వ్యవస్థల కేంద్రీకృత ఆలోచనలను ఆయన వ్యతిరేకించారు. సోషల్ ప్రోగ్రెసివ్ పార్టీ, తరువాత సోషలిస్ట్ పార్టీ స్థాపన ద్వారా రైతులు, కార్మికులు, వెనుకబడిన వర్గాలు, యువత హక్కుల పరిరక్షణకు గట్టి కదలికలు చేపట్టారు. లోహియా గారి నాయకత్వం సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలకు కొత్త దిశను చూపింది.లోహియా గారి రాజకీయ తత్త్వాలు ప్రజాస్వామ్యం, సామాజిక సమానత్వం, యువత చైతన్యం, ఆర్థిక న్యాయం అనే నాలుగు మూలస్తంభాలపై నిలిచాయి. కుల, లింగ, ఆర్థిక భేదాలను నిర్మూలించి, సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించాలన్నది ఆయన ప్రధాన ధ్యేయం. ప్రజాస్వామ్యం కేవలం ఓటు హక్కులో కాకుండా, ప్రజల పాలనా హక్కులో ప్రతిబింబించాలన్నది ఆయన విశ్వాసం. ఆయన రైతు, కార్మికుల జీవితాలను లోతుగా అర్థం చేసుకుని, వారి సమస్యలకు తక్షణ పరిష్కార మార్గాలను సూచించారు. ప్రజల్లో రాజకీయ అవగాహన, సామాజిక బాధ్యత కలగాలన్న ఆలోచనతో జీవించారు.లోహియా గారి రాజకీయ జీవనంలో అనేక విశిష్ట ఘట్టాలు చోటుచేసుకున్నాయి. 1942-44 మధ్య స్వాతంత్ర్య పోరాటంలో బాంబే, లక్నో, అహ్మదాబాద్ ప్రాంతాల్లో యువత, రైతు ఉద్యమాలకు నాయకత్వం వహించారు. 1948-49లో సోషల్ యూత్ ఆర్గనైజేషన్ను స్థాపించి, యువతలో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని పెంపొందించారు. 1952-67 మధ్య లఖ్నో, బీహార్ ప్రాంతాల ప్రజాప్రతినిధిగా పార్లమెంట్లో పనిచేసి, పేదల, రైతుల, కార్మికుల హక్కుల రక్షణకు సంబంధించిన చట్టబిల్లులు ప్రవేశపెట్టారు. నెహ్రూ పాలనలోని ఆర్థిక విధానాలపై ఆయన చేసిన విప్లవాత్మక విమర్శలు, ప్రత్యామ్నాయ ఆర్థిక సూత్రాల ప్రతిపాదనలు భారత రాజకీయ చరిత్రలో ప్రగతిశీల మైలురాళ్లుగా నిలిచాయి.లోహియా గారి ప్రసంగాలు, వ్యాసాలు, రచనలు భారతీయ రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై లోతైన విశ్లేషణను అందించాయి. 1950-67 మధ్య ఆయన రూపొందించిన సామాజిక న్యాయ బిల్లులు, రైతు సంక్షేమ చట్టాలు, కార్మిక హక్కుల పరిరక్షణ చట్టాలు భారత రాజకీయ చరిత్రలో స్థిరమైన పునాది వేశాయి. ఆయన ప్రజలలో చైతన్యాన్ని రగిలించి, సామాజిక సమానత్వం వైపు దారి చూపిన గొప్ప మార్గదర్శకుడు.1967 అక్టోబర్ 12న 57 ఏళ్ల వయసులో లోహియా గారు పరమపదించారు. ఆయన మరణం భారత రాజకీయ రంగానికి అపూర్వ నష్టం. అయినా ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు, జీవన విలువలు భారత ప్రజాస్వామ్య చైతన్యంలో నేటికీ సజీవంగా ఉన్నాయి. సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య విలువలు, యువతలో చైతన్యం పెంపొందించడానికి ఆయన చేసిన కృషి భారత చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచింది.డాక్టర్ రామ్ మనోహర్ లోహియా జీవితం మనకు ఒక గొప్ప పాఠం. సమాజంలో అసమానతలను తొలగించి, ప్రజాస్వామ్యాన్ని ప్రజల జీవితాల్లోకి తీసుకురావాలన్న ఆకాంక్ష ఆయన సూత్రాల సారం. ఆర్థిక, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన త్యాగం, పోరాటం భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తాయి. ఆయన ఆలోచనలు నేటి భారత రాజకీయాలకు మార్గదర్శకంగా ఉండి, సమాజాన్ని సమానత్వం, న్యాయం, చైతన్య దిశలో నడిపిస్తాయి.లోహియా గారి జీవితం ఒక ఆదర్శం సామాజిక న్యాయానికి ప్రతీక, ప్రజాస్వామ్య చైతన్యానికి శాశ్వత దీప్తి.

# జడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలి

**-బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాజనర్సయ్య**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 11 :** రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో జడ్పీటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ జాతీయ పార్టీ హోదాలో బహుజన సమాజ్ పార్టీకి ఏనుగు గుర్తును కేటాయిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపునిచ్చిందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా అన్ని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. పెద్దపల్లి జిల్లాలో ప్రతి ఎంపీటీసీ జడ్పిటిసి లకు పోటీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో బడుగు బలహీన మైనార్టీలకు ఎక్కువ శాతం అభ్యర్థులను ఎంపిక చేస్తామని అన్నారు.ఆయన వెంట బీఎస్పీ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పెగ నరేష్, పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గ ఇంఛార్జి శీపెల్లి కొమురయ్య ఉన్నారు.

# బాధిత కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం

**-ఉదారత చాటుకున్న వంగ వెంకట్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 11 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన పేయింటర్ కార్మికుడు ఇసాక్ ఇటీవల విధి నిర్వహణలో పెయింటింగ్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి రెండు చేతులు కోల్పోయి తీవ్ర గాయాలైనాయి.ఈ సందర్భంగా ఇదే గ్రామానికి చెందిన వంగ నారాయణరెడ్డి కుమారుడు వంగ వెంకట్ రెడ్డి ఒక లక్ష రూపాయల నగదును ఇసాక్ భార్యకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఆద్యక్షులు ఆగయ్య మాట్లాడుతూ మూగ వ్యక్తి విధి నిర్వహణలో రెండు చేతులు కోల్పోవడం జరిగిందని ఉదారత భావనతో వెంకట్ రెడ్డి ముందుకు వచ్చి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించి పలువురికి ఆదర్శంగా నిలిచి ఔన్నత్యాన్ని చాటుకున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి తల్లి పద్మ,జెసిబి నరసింహులు తదితరులు ఉన్నారు.

# "మై ఇండియా సర్వీస్ స్కీమ్ 2022-23" అవార్డు గ్రహీతకు సత్కారం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 11 :** నేషనల్ సర్వీస్ స్కీమ్ వాలంటీర్ గా ఉత్తమ సేవలు అందించి సేవలకు గుర్తింపుగా జాతీయ స్థాయిలో " మై ఇండియా సర్వీస్ స్కీమ్ 2022-23 అవార్డును అక్టోబర్ 6న రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతుల మీదుగా అందు కున్నారు.ఈ అవార్డు అందుకున్న వంగపల్లి సాయి మణి వర్మను రాజన్న సిరిసిల్ల జిల్లా కుమ్మరి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలువా మెమొంటోలచే ఘనంగా సన్మానించారు.తేదీ 11-10-2025 రోజున సిరిసిల్లలో వరలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కుమ్మర సంక్షేమ సంఘం అధ్యక్షు డు రాదారపు శంకర్, ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల వెంకటేశంగార్లు మాట్లాడు తూ వేములవాడ మండలం నమిలి కొండపల్లి గ్రామనికి చెందిన వంగపెల్లి మల్లేశం- బాగ్య దంపతుల కుమారుడు వంగపెల్లి సాయి మణివర్మ హైదరా బాద్ సి.ఎమ్.ఆర్ కాలేజీలో బీటెక్ చదువుకునే రోజుల్లో కాలేజీ యాజ మాన్యం నిర్వహించే నేషనల్ సర్వీస్ స్కీమ్‌లో భాగంగా వాలంటీర్ గా చెట్లు నాటడం,రక్తదాన శిబిరం, వివిధ రకాల సోషల్ సర్వీస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారనీ,500లకు పైగా మొక్కలు నాటారనీ,40కీ పైగారక్తదాన శిబిరాలలో పాల్గొన్నారనీ,జవహార్లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయం నుండి జాతీయ స్థాయిలో "మై ఇండియా సర్వీస్ స్కీమ్ 2022-23అవార్డు అక్టోబర్ 6న అందుకుని నేడు సిరిసిల్ల కి విచ్చేసిన సందర్భంగా వంగపెల్లి సాయివర్మ గారికి కుమ్మరి



కుల బంధావులు వరలక్ష్మి ఏసీ ఫంక్షన్ హాల్‌లో సన్మానం చేయడం సంతోషం గా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాదారపు శంకర్, ఇల్లందుల వెంకటేశం,రాచర్ల వెంకన్న , సిరికొండ శ్రీనివాస్,నెల్లుట్ల నరేష్ , డా.వాసరవేణి పర్శరాములు, వంగపల్లి పర్శరాములు,అన్నారపు వేణు గోపాల్ ,వాసరవేణి దేవరాజ్, నెల్లుట్ల వెంకటేష్ ,వంగపెల్లి పర్శరములు,సిరికొండ మల్లయ్య,దరిపెల్లి రమేశ్,వంగపెల్లి మల్లేశం,రాదారపుచిన్న శంకర్,రాపోలు నాగరాజు,రాపోలు గణేశ్,బాబు ,దాసారపు శ్రీనివాస్ పోతుగంటి పురుషోత్తం,సిరికొండ మల్లయ్య , వంగపెల్లి దేవదాస్,కుమ్మరి పురుషోత్తమ్ అన్నారపు ప్రవీణ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# సగరుల సంక్షేమానికి కృషి చేయాలి



**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 11 :** వీణవంక మండలంలోని సగరుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని కరీంనగర్ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర కోరారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్‌బాబును సగర సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల హుజురాబాద్ మండలంలోని కనుకులగిద్ద గ్రామ కుల సంఘం భవనానికి రూ.5లక్షలు మంజూరు చేయించినందుకు శాలువా కప్పి, పూల మొక్క అందజేశారు. నిధుల మంజూరుకు కృషి చేసినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వీణవంక మండలంలోని రెడ్డిపల్లి, కొత్తపల్లి, శ్రీరాములపేట, వల్బాపూర్, జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలల్లో సగర సంఘం భవనాలకు భూమి కేటాయించడంతో పాటు ప్రత్యేకమైన నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్ సగర, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ మండల అధ్యక్షుడు, సగర సంఘం నాయకుడు కొల్లూరి కిరణ్ సగర, కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గుంటి రాజయ్య సగర, సగర సంఘం నాయకులు కుర్మిండ్ల సుఖేష్ సగర, బొడిపెల్లి కుమార్ సగర, గుంటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ పేరు నిలపెట్టాలి : సివిల్ డిజిఎం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 11 :** చక్కని క్రీడాస్పూర్తిని ప్రదర్శించి కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థ పేరును నిలబెట్టాలని సివిల్ డీజీఎం బి.రాజేంద్ర కుమార్ అన్నారు.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఆర్.జి-3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఇట్టి పోటీలను సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు.కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు.అంతేకాకుండా కంపెనీ స్థాయి,కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన సంస్థ పేరు నిలబెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డి.టి.రావు, బెల్లం శ్రీనివాస్, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# స్వగ్రామం చేరిన వలస జీవి మృతదేహం

**-అశృనయనాల మధ్య అంత్యక్రియలు పూర్తి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 11 :** బతుకు దెరువు కోసం దుబాయ్ దేశం వెళ్లిన గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ కు చెందిన దోమకొండ శ్రీకాంత్ (26)రోడ్డు ప్రమాదం లో గత అయిదు రోజుల క్రితం మృతి చెందగా శ్రీకాంత్ మృతదేహం శనివారం స్వగ్రామం చేరుకోగా బంధుమిత్రులు,కుటుంబ సభ్యుల అశృనయనాల మధ్య అంత్యక్రియలు పూర్తయ్యాయి. మృతునికి తల్లి చంద్రవ్వ, తండ్రి దేవయ్య ఉన్నారు.మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ నాయకులు దోమకొండ కృష్ణకాంత్ యాదవ్,సెస్ మాజీ డైరెక్టర్ కొక్కు దేవేందర్ యాదవ్ కోరారు.

# ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 11 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేస్తున్నారని ముస్లిం నాయకులు పేర్కొన్నారు. శనివారం మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి మైనార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఇటీవలే ఈద్గా, కబ్రస్తాన్ అభివృద్ధికి 50 లక్షలు మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించినందుకు మైనార్టీ మండల అధ్యక్షులు అలీమ్ పట్టణ అధ్యక్షుడు ఎజాజ్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మైనార్టీ నాయకుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ అంకుష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజీమ్ ఖాన్, మైనార్టీ నాయకులు జమీల్ అహ్మద్, మజీద్ కాంగ్రెస్ కమిటీ నాయకులు, పాల్గొన్నారు.

# పదేళ్లు ప్రజలకు డోఖా చేసి బాకీ కార్డులు పంచుతారా

**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**

**-10 సంవత్సరాల బీఆర్ఎస్ డోఖా పాలన,2 సంవత్సరాల కాంగ్రెస్ ప్రజా పాలన పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కార్డుల పంపిణీ**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 11 :** 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చుతే పదేళ్లలో తెలంగాణ ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసి అప్పుల పాలు చేసింది చాలక ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బాకీ కార్డులు పంచుతారా అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులపై మండి పడ్డారు.10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకిచ్చిన ఏఏ హామీలు నెరవేర్చలేదో అవన్నీ కార్డులో పొందు పరిచారు.2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ఇంకొక వైపు పొందు పరచి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు పదేళ్లు తెలంగాణ ప్రజలను డోఖా చేసినందుకు రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినందుకు ప్రజలకు ముందు క్షమాపణ చెప్పాలని డోఖా చేసింది చాలక అనేక సంక్షేమ పథకాలతో ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ పై బురదజల్లే ప్రయత్నం మానుకోవాల న్నారు.ప్రజలు బీఆర్ఎస్ నాయకుల నాటకాలను గమనిస్తున్నారని బీఆర్ఎస్ నాయకుల నాయకుల వైఖరి మార్చు కోకుంటే ప్రజలే తరిమికొడ తారని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. నగరంలోని అన్ని డివిజన్లలో కార్డులు పంపిణీ చేస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్,కుర్ర పోచయ్య, యనమల మంజుల,ఆమెర్,దండి రవీందర్,తంగెళ్ల కిరణ్,ఆస్తాపురం రమేష్,నెల్లి నరేష్,మేరాజ్,షబానా మహమ్మద్,ముల్కల కవిత,అస్తపురం తిరుమల,జూపాక సుదర్శన్,కీర్తి కుమార్,కొట్టే ప్రభాకర్,మహమ్మద్ భారీ,బషీర్,ఖలీల్,తోట అంజయ్య, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 11 :** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ సామల కిరణ్ జి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ కమాన్ పూర్ ఖండ ఆధ్వర్యంలో పద సంచలన్ నిర్వహించారు. కమాన్ పూర్ పురవీధుల గుండా సంఘ కార్య కర్తలు ఘన వేషలో,ఘోష్ నిర్వహిం చారు.సామల కిరణ్ జి మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తం గా విస్తృత శాఖలతో,విభిన్న రంగాలలో



దేశభక్తి పూరిత,హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారం గా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వ శాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు.దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు.ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ ఖండ కార్యవహ్ బత్తుల సమ్మన్న, గుండేటి దిలీప్ జంగపల్లి రాజేష్, తణుకు సుధాకర్, మచ్చగిరి రాము, మల్లారపు అరుణ్ కుమార్, జంగపల్లి సారయ్య,మట్ట శంకర్, జంగపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి మంత్రి శ్రీధర్ బాబు


**-మేకల మారుతి యాదవ్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 11 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గు పోసే కార్యక్రమంలో అర్జీ త్రి ఏరియా ఐ ఎన్ టి యు సి సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల మారుతి శరణ్య యాదవ్ దంపతులు పాల్గొనడం జరిగింది అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు గారి దృఢ సంకల్పంతో పేదలకు గృహాల కల నిజమవుతోంది.వారి నాయకత్వంలో సకల సంక్షేమ పథకాల అమలు చేసే ఆచరణతో మహిళల సాధికారతకు మరింత బలమైన మద్దతు లభిస్తోంది. ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా లక్ష లాది మహిళలు తమ స్వంత గృహాన్ని కలిగి,ఆత్మవిశ్వాసంతో జీవితం గడుపు తున్నారు.కుటుంబ ఆర్థిక భద్రతలో మహిళల భాగస్వామ్యం మరింత బలపడింది. ఇవే నిజమైన మహిళా సాధికారతకు నిదర్శనమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వలన సామా న్య ప్రజలు బలోపేతం అవుతు న్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధికి, పేదల బాగోగుల కోసం అనేక మంచి కార్యక్ర మాలు చేపడుతోంది.ఇలాంటి కార్యక్రమాలు ప్రజలలో భాగస్వామ్యాన్ని పెంచుతూ మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెడు తుందని భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా పని చేస్తామని తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం

**-ట్రాక్టర్, ట్రాలీ ఆటో సీజ్, ఇద్దరు వ్యక్తులు రిమాండ్‌కు తరలింపు**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 11 :** ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న పదిరె గ్రామానికి చెంది న బొడ్డు మధు,తండ్రి నరసయ్య, వయ స్సు 25 సంవత్సరాలు,కులం ఎస్సీ మాదిగ అనునతని ట్రాక్టర్‌ను శనివారం పట్టుకొని ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి, అట్టి ట్రాక్టర్ డ్రైవర్ అయిన బొడ్డు మధు ను అరెస్టు చేసి శ్రీయుత గౌరవ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా మేజిస్ట్రేట్ 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్ చేశారు. అంతేకాకుండా తేదీ 09.10. 2025 రోజున బండ లింగంపల్లి గ్రామంలో మడవేని రాజు,తండ్రి గంగయ్య, వయస్సు 52 సంవత్సరాలు,కులం ముదిరాజు, గ్రామం దుబ్బాక సిద్దిపేట జిల్లా అను అతను తన ట్రాలీ ఆటోలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలించగా కేసు నమోదు చేసి ఈ రోజున అతన్ని కూడా రిమాండ్కు పంపించనైనది. ఇసుక అక్రమ రవాణాపైనిగా కొనసాగు తుందని,ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే రాహుల్ రెడ్డి హెచ్చరించినారు.

# మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేద్దాం




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 11 :** మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం అని ముస్త్యాల సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు.పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామం లో మంత్రి శ్రీధర్ బాబు మరియు జి ఎం లలిత్ కుమార్ ఆధ్వర్యంలో రెండు బోర్లు వేయించడం జరిగిందని తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య.. పేర్కొన్నారు. లావణ్య మాట్లాడుతు ముస్త్యాల గ్రామం లోని గ్రామస్థులు నీళ్లకు చాలా ఇబ్బంది పడుచున్నారు అని లావణ్య ఐటి మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకు మరియు ఆర్ 1 జి ం లలిత్ కుమార్‌కు తెలుపగ వెంటనే మంత్రి వర్యులు జి ఎం కు తెలుపగ వెంటనే జిఎం రెండు బోర్లు మంజూరు చేయడం జరిగింది.లావణ్య మాట్లాడుతూ ఒకటి రాంనగర్ లో వేయించడం జరిగింది మరియు ఇంకొకటి ఎ స్సి వాడాలో వేయించడం జరిగింది అని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబుకు మరియు జిఎం లలిత్ కుమార్‌కు మా గ్రామస్థుల తరుపున మరియు మా తరుపున కృతజ్ఞతలు తెలుపుచున్నాము.

# వంగ మల్లారెడ్డిని పరామర్శించిన కేకే



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 11 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వంగ మల్లారెడ్డిని శనివారం సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్రెడ్డి పరామర్శించారు గత వారం రోజులలో మల్లారెడ్డి తీవ్ర అస్వస్థకు గురికాగా కరీంనగర్లో చికిత్స పొందుతూ ఇంటికి చేరుకున్నారు విషయం తెలుసుకున్న మహేందర్ రెడ్డి ఆయనను పరామర్శించి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి నాయకులు చిరం నాగరాజు గంగయ్య పరుశరాములు మండే శ్రీనివాస్ చెరుకు ఎల్లయ్య.మూర్తి వెంకటేష్.రాజయ్య రొడ్డ రామచంద్రం పడగల రవీందర్ తదితరు పాల్గొన్నారు.

# రామకృష్ణలో అలరించిన స్వాగతోత్సవ వేడుకలు




**చురకలు విలేకరి, జగిత్యాల,అక్టోబర్ 11 :** జగిత్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పిజి కళాశాల బికాం, బిబిఏ విభాగాల విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలు శనివారం పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, ఈ కోర్సులత లోకల్ టూ గ్లోబల్ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఉద్యోగం కోసమే కాకుండా పది మంది ఉపాధి కల్పించే విధంగా విద్యనభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, ప్లేస్మెంట్ ఆఫీసర్ బి.మల్లేశం, కామర్స్ అధ్యాపకులు రాకేష్, అఫ్సర్, అక్బర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి

# పన్నెండు వేల రూపాయలు వెంటనే ఇవ్వాలి

**-ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని గాలికి వదిలేసింది కాంగ్రెస్ ప్రభుత్వం**

**-ఈ ప్రభుత్వం తెచ్చిన ఫ్రీ బస్సుతో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారు**

**-తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 11 :** కరీంనగర్ లో ఆటో కార్మిక సంఘం నాయకుడు కొత్తూరి రఘుతో పాటు పలువురు సభ్యులు తెలంగాణ జాగృతి లో చేరినారుఈ సందర్భంగా జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ వారికి తెలంగాణ జాగృతి కండువాలు కప్పి జాగృతి లోకి ఆహ్వానించారు.తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ ఆటో కార్మి కులకు సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు ఇస్తామని చెప్పి అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు వారికి పన్నెండు వేల రూపాయలు ఇవ్వకుండా ఎగనామం పెడుతుంది. ఈరోజు ఆటో కార్మికులందరూ ఫ్రీ బస్సు పథకంతో బజారున పడే పరిస్థితి ఏర్పడింది.ఆటో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఆటో కార్మి కులు అనేకమంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఇది చాలదు అన్నట్లు రాపిడో పెనుభూతం కూడ వారి జీవితాల్లో మరో కొత్త ఇబ్బందులు తెచ్చి పెడుతుంది.గతంలో కోవిడ్ సమయం లో ఆటో కార్మికులు అనేక ఇబ్బందులు అనుభవించారు ఇప్పుడు రాపిడో ద్వారా అంతకంటే ప్రమాదకర మైన పరిస్థితిని వారు ఎదుర్కొంటు న్నారు.రాపిడో మరి యు ఫ్రీ బస్సుతో ఇబ్బందులు పడు తున్న ఆటో కార్మికులను ఆదుకోవా ల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కు ముందు ఇచ్చిన హామీలను త్వరలో నే నెరవేర్చాలి లేని ఎడల ఆటో డ్రైవర్ పక్షాన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క నాయ కత్వంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని వారు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.నిత్యం వేల మందిని తమ గమ్య స్థానాలకు సురక్షితంగా చేర్చడంలో ఆటో డ్రైవర్ అన్నలు కీలక పాత్ర పోషిస్తారు పొద్దున నుండి సాయంత్రం వరకు రోడ్ల మీదనే తమ బతుకుదెరువు కోసం అనేక ఇబ్బందులు పడుతూ రోడ్ల మీద వివిధ వాహనాల ద్వారా వచ్చే కాలుష్యాన్ని పీల్చుకోవడంతో ఆటో డ్రైవర్లకు అనేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతు న్నారు అలాంటి వారందరికీ ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ జాగృతి డిమాండ్ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వచ్చే దీపావళి పండుగ వరకు వారికి ఇస్తా మని చెప్పిన సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు ఇవ్వాలని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరి ప్రసాద్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో జాగృతితో చేరినవారు యండి హుసైన్,రమేష్,వెంకటేష్, మహేష్, యండి ఖాజా పాల్గొన్న జాగృతి నాయ కులు గొల్లపల్లి రత్నకర్ యండి రాజీ, గర్శకుర్తి విద్యాసాగర్,కొత్వాల అంజనేయిలు.

## రామగుండం ఎయిర్ పోర్టు చారిత్రాత్మక ముందడుగు

**-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 11 :** పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రామగుండంలో ఎయిర్ పోర్ట్ నిర్మాణం దిశగా ఒక చారిత్రాత్మక ముందడుగు అని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శనివారం అధికారికంగా 40.53 లక్షలు మంజూరు చేసి ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు ఫ్రీ పీజిబిలిటీ స్టడీ ఫీజు చెల్లించింది అని పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా రోడ్లు మరియు భవనాల శాఖ ఆదేశాలు జారీ చేసిందని పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండలంలో 591 ఎకరాల భూమిపై గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు ప్రతిపాదనపై ఈ స్టడీ జరగనుందని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రజలు కోరుకున్న రామగుండం ఎయిర్ పోర్ట్ కల ఇప్పుడు సహకారం కాబోతుందని స్పష్టం చేశారు. ఏర్పాటు అయితే పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు సింగరేణి సిబ్బందికి విద్యార్థులకు వ్యాపార వర్గాలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందని వంశీకృష్ణ అన్నారు. హైదరాబాద్ కి గంటలకు వచ్చి ప్రయాణం చేసే అవసరం లేకుండా ప్రత్యక్ష కనెక్టివిటీ ఏర్పడుతుందని ఇది మన కోల్డ్ బెల్ట్ ప్రాంతానికి నూతన ఆర్థిక పారిశ్రామిక అవకాశాలను తెస్తుందని అన్నారు. ఏర్పోర్ట్ నిర్మాణం అయ్యేవరకు తన పోరాటం ఆగదని ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని పెద్దపల్లి పార్లమెంట్ ప్రజల మన్ననలు పొందుతానని అన్నారు.

## ప్రజాస్వామ్యానికి ఒక కఠిన పాఠం: జె.ఎం.ఎం. లంచాల వివాదం

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...9440595494**

భారత ప్రజాస్వామ్య చరిత్రలో 1990వ దశకం రాజకీయ కల్లోలంతో నిండిన కాలం. ఆర్థిక సంస్కరణలు, కూటమి రాజకీయాలు, అవినీతి ఆరోపణలు అన్నీ కలిసి దేశ రాజకీయ నైతికతను ప్రశ్నార్థకంగా మార్చిన సమయమది. అటువంటి సందర్భంలోనే దేశ రాజకీయ చరిత్రలో అత్యంత చర్చనీయాంశంగా నిలిచినది జార్ఖండ్ ముక్తి మోర్చా (జె.ఎం.ఎం.) లంచాల కేసు. అప్పటి ప్రధానమంత్రి పీ. వి. నరసింహారావు మరియు కేంద్ర మంత్రి బూటా సింగ్ ఈ కేసులో నిందితులుగా నిలవడం, తీర్పు వెలువడడం, తరువాత నిర్దోషులుగా బయటపడడంఇవన్నీ భారత ప్రజాస్వామ్య వ్యవస్థను లోతుగా పరిశీలించాల్సిన అవసరాన్ని గుర్తు చేశాయి.1993 జూలైలో నరసింహారావు నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టబడింది. ఆ సమయంలో లోక్‌సభలో మొత్తం 528 సభ్యులు ఉండగా, ప్రభుత్వం నిలబడేందుకు 265 ఓట్లు అవసరమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ వద్ద స్పష్టమైన మెజారిటీ లేకపోవడంతో విశ్వాస తీర్మానం ఓటింగ్ ప్రభుత్వ భవిష్యత్తును నిర్ణయించేదిగా మారింది. కీలకంగా నిలిచిన వారు జార్ఖండ్ ముక్తి మోర్చా (జె.ఎం.ఎం.) పార్టీకి చెందిన శిబు సోరెన్, సూరజ్ మండల్, సైమన్ మారాండి, శైలేంద్ర మహతో అనే నలుగురు ఎంపీలు. వీరు ఓటు వేయడానికి పెద్ద మొత్తం డబ్బు తీసుకున్నారనే ఆరోపణలు చోటు చేసుకున్నాయి.ఆ కాలంలో మీడియా నివేదికల ప్రకారం జె.ఎం.ఎం. ఎంపీలకు రూ. 3.5 కోట్ల వరకు నగదు అందించ బడిందని, కాంగ్రెస్ నాయకత్వం ప్రభుత్వం రక్షించు కోవడానికే ఈ లావాదేవీలు జరిగాయని ఆరోపణలు వెలువడ్డాయి.ఈ అవినీతి ఆరోపణలు 1996లో వెలుగులోకి వచ్చాయి. ప్రజా ఒత్తిడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తుకు ఆదేశించింది. దర్యాప్తు అనంతరం 1997లో సీబీఐ పీ.వి. నరసింహారావు, బూటా సింగ్, అలాగే జె.ఎం.ఎం. ఎంపీలను నిందితులుగా చేర్చింది.విచారణ అనంతరం 2000 అక్టోబర్ 12న ఢిల్లీ ప్రత్యేక సీబీఐ కోర్టు తీర్పు వెలువరించింది. నరసింహారావు, బూటా సింగ్ ఇద్దరికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, తలా రూ. 2 లక్షల జరిమానా విధించింది. ఈ తీర్పు భారత చరిత్రలో ఒక మాజీ ప్రధానమంత్రికి శిక్ష విధించిన అరుదైన సంఘటనగా నిలిచింది.అయితే ఈ తీర్పుతో దేశ రాజకీయ వర్గాలు, న్యాయ వర్గాలు కదలి పోయాయి.నరసింహారావు ఆర్థిక సంస్కరణల రూపకర్తగా ఉన్న ప్రతిష్టకు ఇది పెద్ద దెబ్బగా భావించ బడింది.ఇద్దరూ ఆ తీర్పుపై ఢిల్లీ హైకోర్టులో అప్పీల్ చేశారు.దీర్ఘకాలిక విచారణ అనంతరం 2002లో హైకోర్టు సీబీఐ సమర్పించిన సాక్ష్యాలు తగినవిగా లేవని,లంచం చెల్లింపుకు నిర్ధారణగా చూపిన పత్రాధారాలు,సాక్ష్యాలు విశ్వసనీయంగా లేవని పేర్కొంటూ నిందితులను నిర్దోషులుగా ప్రకటించింది. తద్వారా నరసింహారావు,బూటా సింగ్‌లు చట్టపరంగా విముక్తులయ్యారు.ఈ ఘటన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న లోపాలను బహిర్గతం చేసింది.

# బిర్లా సైన్స్ మ్యూజియంలో సింగరేణి అవశేషాలు

**-సింగరేణి సీ అండ్ ఎండి బలరాం నాయక్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 11 :** సింగరేణి ఓసీపీ లో లభించిన ఏనుగు దంతాలను బిర్లా మ్యూజియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు సింగరేణి సిఎండీ బలరాం నాయక్ అన్నారు.సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ తవ్వకాల్లో బయటపడ్డ లక్షల సంవత్సరాల నాటి స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాల అవశేషాలు, డైనోసార్ కాలానికి చెందిన శిలాజ కలపను కంపెనీ యాజమాన్యం మ్యూజియంలో భద్రపరిచింది. లక్షల సంవత్సరాల క్రితం కు చెందిన ఏనుగు దంతాల అవశేషాలను బిర్లా సైన్స్ మ్యూజియంలో పొందుపరుస్తూ ఇందుకోసం సింగరేణి సంస్థ ప్రత్యేక పెవిలియన్ ను ప్రారంభించింది.ఈ మేరకు శనివారం హైదరాబాదులోని బిర్లా సైన్స్ మ్యూజియంలో ప్రత్యేక పెవిలియన్ ను సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ , బిర్లా పురావస్తు ఖగోళ వైజ్ఞానిక సంస్థ చైర్ పర్సన్ శ్రీమతి నిర్మల బిర్లా తో కలిసి ప్రారంభించారు.నాలుగేళ్ల క్రితం పెద్దపల్లి జిల్లా రామగుండం-1 ఏరియాలోనే సింగరేణి మేడిపల్లి ఓపెన్ కాస్టు గని లో మైనింగ్ కార్యకలాపాలు జరుపుతున్న సందర్భంగా రెండు భారీ ఏనుగు దంతాలు, దవడ ఎముకలు శిలాజ రూపంలో లభ్యమయ్యాయని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. ఇది గోదావరి పరివాహక ప్రాంతంలో 110 లక్షల సంవత్సరాల క్రితం సంచరించిన అనంతరం అంతరించిపోయిన స్టెగోడాన్ జాతికి చెందిన ఏనుగు అవశేషాలుగా శాస్త్రజ్ఞులు గుర్తించారని, చరిత్ర పూర్వ యుగానికి చెందిన ఈ అవశేషాలను ప్రజలు, విద్యార్థులు వీక్షించడానికి అనువుగా ప్రతిష్టాత్మకమైన బిర్లా సైన్స్ సెంటర్లో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. ప్రాచీన కాలంనాటి అవశేషాలతో నాటి చరిత్రను, ఖగోళ, భూగోళ పరిశోధనలు, ఆవిష్కరణలు మొదలైన వాటితో సమాజంలో, విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు, దృక్పథాన్ని కల్పించడం చాలా గొప్ప విషయమని, ఈ సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న ఇస్రో, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, అటామిక్ ఎనర్జీ కమిషన్ ఆఫ్ ఇండియా, వంటి సంస్థల సరసన తాము కూడా చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

**నాటి ఏనుగు దంతాలు ఎలా దొరికాయి అంటే....**

రామగుండం-1 ఏరియా పరిధిలో గోదావరి నదికి పక్కన నాలుగేళ్ల క్రితం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని క్వారీ తవ్వుతున్న సందర్భంగా పొడుగాటి కొమ్ముల మాదిరిగా ఉన్న నాలుగు శిలాజాలను గుర్తించారు. ఇవి పాతకాలం నాటి జంతు అవశేషాలుగా భావించి ఉద్యోగులు యాజమాన్యానికి తెలియజేశారు. యాజమాన్యం వారు వీటిని పరిశోధకులకు చూపించగా ఇవి సుమారు 110 లక్షల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో జీవించి, 6000 సంవత్సరాల క్రితం భూమి నుంచి అంతరించిపోయిన స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాలు అని గుర్తించారు. సాధారణంగా ఇప్పటి ఏనుగు దంతాలు రెండు లేదా మూడు అడుగుల పొడవు మాత్రమే ఉంటుండగా, నాటి ఏనుగు దంతాలు సుమారు 12 అడుగుల పొడవు వరకు ఉండేవని, ఏనుగు 13 అడుగుల ఎత్తు, 12.5 టన్నుల బరువు కలిగి ఉండేదని తెలిపారు. ఈ స్టెగోడాన్ జాతి ఏనుగుల అవశేషాలు గతంలో నర్మదా నది ఉపనది ప్రాంతంలోనూ, ప్రపంచంలో నాలుగైదు ప్రదేశాల్లో మాత్రమే లభించాయి. సింగరేణిలో లభ్యమైన స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాలలో ఒక జత దంతాలను బిర్లా మ్యూజియం వారికి తాజాగా అందజేయగా, మరొక జత దంతాలను నెహ్రూ జూలాజికల్ పార్క్ వారికి గతంలోనే సింగరేణి యాజమాన్యం అందజేసింది.

# జిల్లాస్థాయి డ్రామా ఫెస్టివల్లో అల్ఫోర్స్ హై స్కూల్‌కు ప్రథమ స్థానం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 11 :** విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం గురించి తెలియజేయాలని ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ పద్ధతుల గురించి సమగ్రంగా తెలియ జేయవలసిన అవసరం చాలా ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక భగత్ నగర్ లోని అల్ఫోర్స్ హై స్కూల్ లో జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలలో పాఠశాలకు ప్రథమ స్థానం రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ లోని విషయాల పట్ల సమగ్ర అవగాహన కల్పించడానికై అనేక కార్యక్రమాలను రూపొందిస్తు న్నామని మరియు అమలుపరుస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో సఫలీకృతం అవుతున్నామని తెలుపుతూ విద్యార్థులకు సృజనాత్మకం గా విశ్లేషణాత్మకంగా విషయాలను తెలిపినట్లైతే పలు పోటీలలో విజయం సాధిస్తానని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. తరగతి గదిలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ క్రమంలో నిన్న కళాభారతి వేదికగా జిల్లా విద్య శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరచడమే కాకుండా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనరని వర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి రాష్ట్రస్థాయిలోనూ ఘనవిజయాన్ని నమోదు చేయాలని ఆకాంక్షించారు. విజేతలైన ఎల్.అక్షంత రెడ్డి, వై.అక్షర, కే.అనిబికా, వై.హర్షిత్, కె.యశ్వంత్, ఎనిమిదో తరగతి మరియు తదితరుల ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ గందరగోళంతో అయోమయంలో ప్రజలు

**-బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 11 :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ గందరగోళం తో ప్రజలు అయోమయానికి గురవు తున్నారని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో స్థానిక సంస్థల పరిపాలన వ్యవధి ముగిసి, గ్రామీణ స్థాయిలో అభివృద్ధి కుంటు పడిందన్నారు. లోకల్ బాడీస్ లేకపో వడం వల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయని అన్నారు. వ్యవధి ముగిసినప్పటి నుంచి ఇప్పటికి పలుమార్లు ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు ప్రకటనలు చేసి వాయిదా వేశారని, ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసిన అనంతరం హైకోర్ట్ స్టే తో ఎన్నికలు నిలిచివేయబడ్డా యన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ ల పెంపు సరైన నిర్ణయమే అయినప్పటికీ ప్రభుత్వం చట్టబద్ధమైన ప్రక్రియ అనుసరించకపోవడం ఎన్నికలు నిలిచిపోవడానికి కారణమైందన్నారు. ఆర్థికంగా బలంగా లేని, స్థానిక సంస్థలలో పోటీ చేసే ఆశావహఅభ్యర్థులు ఎన్నికల ఖర్చుల నిమిత్తం వారి స్థిరాస్తులను అమ్మకానికి పెట్టారని అన్నారు. మరికొందరు అధిక వడ్డీకి అప్పులు తీసుకువచ్చి, నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారని అన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన మొదటి విడత నోటిఫికేషన్‌ను అనుసరించి నామినేషన్ లు వేసిన అభ్యర్థులకు ఇది అవమానమే అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ప్రభుత్వం న్యాయకోవిదుల తో చర్చించి, చట్టబద్ధంగా రిజర్వేషన్ లు, అదేవిధంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును అడ్డుకుంటున్న కలెక్టర్ పై ఫిర్యాదు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 11 :**

కుల వివక్షతతో, అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటును అడ్డుకుంటున్న, పెద్దపల్లి జిల్లా కలెక్టర్, పై సీఎంకు ఫిర్యాదు చేసినట్లు అంబేద్కర్ సంఘ నాయకులు బొంకూర్ మధు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి కి చెడు పేరు తెస్తున్న కలెక్టర్ కలెక్టర్ ను బదిలీ చేయాలని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలోని వివిధ గ్రామాల దళిత అనగారిన వర్గాల ప్రజలు దేవుడిలా భావించి, సమిష్టిగా సొంత ఖర్చులతో, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటే, విగ్రహాలు ఏర్పాటు చేయవద్దంటూ హుకుం జారీ చేసి దళిత అనగారిన వర్గాలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కుల వివక్షతతో, అవమాన పరుస్తూ దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీస్తున్నాడని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి, నేతృత్వంలో హైదరాబాదులో ప్రభుత్వపరంగా మహాత్మ జ్యోతిరావు పూలే, ప్రజాభవన్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు దళిత వర్గాల పట్ల జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తున్న తీరును ఆధారాలతో సహా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్షాన దరఖాస్తుల స్వీకరిస్తున్న, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక మండలి వైస్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజావాణి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ చిన్నారెడ్డి కి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ లు లిఖితపూర్వకంగా, ఫిర్యాదు చేశారు 10 సంవత్సరాల సుదీర్ఘకాలం తర్వాత దళిత అనగారిన వర్గాల ప్రజల మద్దతుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వాన్ని దళిత ప్రజలు వ్యతిరేకిచ్చే విధంగా పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తున్నారని చిన్న రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు ప్రభుత్వపరంగా, ప్రజావాణి రాష్ట్ర ఇంచార్జి, ప్రణాళిక మండలి ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఫోన్ చేసి సమస్య విషయంలో అడిగి తెలుసుకుంటే,, ఆయనకు కూడా తప్పుడు సమాచారం ఇచ్చారని వారు కలెక్టర్ వ్యవహరిస్తున్న కుల వివక్ష అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు నిరాకరణ తీరు పట్ల, తీవ్ర ఆక్షేపణ చేశారు పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం మంచిర్యామి గ్రామంలో దాదాపు ఊరులో ఉన్న 200 మంది దళితులు గ్రామంలో సమిష్టిగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం ఆరు నెలల క్రితం గద్దెను ఏర్పాటు చేసుకుంటే కొంతమంది వ్యక్తులు కూల్చివేశారని, వారిపై ఫిర్యాదు చేస్తే కలెక్టర్ ఇప్పటికి కూడా పట్టించుకోకపోవడం ఆయన కుల వివక్షతకు నిదర్శనం అన్నారు పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తున్న తీరుపై, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని స్వయంగా కలవడమే కాక మంత్రులు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గడ్డం వివేక్ వెంకటస్వామి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ దృష్టి కి కూడా తీసుకువెళ్తామని రాష్ట్ర స్థాయి విజిలెన్స్ ఉన్నత అధికారికి కూడా ఫిర్యాదు చేస్తామన్నారు, కలెక్టర్ వ్యవహరిస్తున్న తీరుపై జిల్లా వ్యాప్తంగా అన్ని దళిత బహుజన సంఘాలను కలుపుకొని రాజకీయాలకు అతీతంగా నిరసన కార్యక్రమం చేపడతామని వెల్లడించారు.

# హుజురాబాద్ నియోజకవర్గంలో బీజేపీ టికెట్లు ఇచ్చేదెవరు? వచ్చేదెవరికి?



**(కొరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి,హుజురాబాద్)**

స్థానిక సంస్థల ఎన్నికలు హుజురా బాద్ బీజేపీలో వేడిని పుట్టిస్తు న్నాయి. గతంలో హుజురాబాద్ ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసి ప్రస్తుతం మల్కాజిగిరి ఎంపీగా ఉన్న ఈటల రాజేందర్ తాజాగా ఇక్కడ పర్యటించిన సందర్భం గా టికెట్లు తానే ఇస్తానని, తనకే ఇక్కడ బలం ఉందని స్పష్టంగా చెప్పారు. కానీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, ఈటల వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే.. భగ్గుమనే పరిస్థితి ఉంది. తాజాగా హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో... బిసి రిజర్వేషన్లకు బ్రేక్ పడిన నేపథ్యంలో.. ఎప్పుడైనా ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కానీ హుజురాబాద్ నియోజకవర్గంలో మాత్రం టికెట్ల కోసం రెండువర్గాల శ్రేణులు ఎదురు చూస్తు న్నాయి. ఒకవైపు కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండడం, రాష్ట్రంలో సగం ఎంపీ సీట్లను ఆ పార్టీ గెలుచుకోవడం, జిల్లాలోనూ..కరీంనగర్ పార్లమెంట్ స్థానం గెలుచుకోవడంతో బీజేపీ క్షేత్ర స్థాయిలోనూ గతంలో కంటే బలం పెంచుకుంది. ఆ పార్టీ తనకు పట్టున్న గ్రామాల్లో మంచి అభ్యర్థులను నిలబెడితే..గెలుపొంది..ఎంపీపీల ఎన్నికల్లోనూ... కీలక భూమిక పోషించి చక్రం తిప్పే అవకాశం ఉంది. హుజురాబాద్ నియోజకవర్గంలో ఇటు ఈటల, అటు బండి సంజయ్ వర్గాలు కలిసికట్టుగా పనిచేస్తే..మంచి అవకాశాలు వచ్చే అవకాశం ఉంది. కానీ ఆ దిశగా ప్రయత్నాలు పార్టీ అధిష్టానం ఇప్పటివరకు చేయలేదు. ఐతే.. హుజురాబాద్ నియోజకవర్గంలో బీజేపీ టికెట్లు ఎవరు ఇస్తారు? ఈటల ఇస్తారా? లేక బండి సంజయ్ ఇస్తారా? లేక పార్టీ నుండి ఎవరైనా పరిశీలకులు వచ్చి ఇస్తారా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. టికెట్లు ఎవరు ఇస్తారు? ఎవరికి దక్కుతాయి? అన్నది చర్చనీయాంశం అయింది. ఐతే.. బలమైన అభ్యర్థుల ఎంపిక ఏవిధంగా జరుగుతుంది? ప్రచార బాధ్యతలు ఎవరు చూస్తారు? అన్నది చర్చనీయాంశం అయింది.

# సంస్కృతం సర్టిఫికెట్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 11 :** కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం,ఢిల్లీ వారిచే కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాల,డైట్ కళాశాల యందు నిర్వహించ బడు తున్న సంస్కృత అధ్యయన కేంద్రాల్లో 2025 బి26 విద్యాసంవత్సరానికి గాను సంస్కృతం సర్టిఫికెట్ కోర్సులో ప్రవేశాల కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్కృత అధ్యయన కేంద్రం కోఆర్డి నేటర్ డా.ఎం లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. సంస్కృత భాషా పరిచయంలేనప్పటికీ, సంస్కృతం నేర్చుకోవాలనె ఆసక్తి కలిగిన 15 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఈ సర్టిఫికెట్ కోర్స్ కు అర్హులని చెప్పారు. గత సంవత్సరం విశేషంగా వివిధ రంగాలకు చెందిన100 మంది ఈ కోర్సులో ప్రవేశం పొంది పరీక్షలో ఉత్తీర్ణులయ్యారని తెలియజేశారు. సరళ సంభాషణ మాధ్యమంగా తరగతులు నిర్వహించబడునని తెలిపారు. గృహిణీలు,విద్యార్థులు, భాషాభిమా నులు,ఉద్యోగస్తులు,విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని సంస్కృత భాషా వ్యాప్తికి తోడ్పడాలని కోరారు. సర్టిఫికెట్ కోర్స్ కు సంబంధించిన పూర్తి వివరాలకై అధ్యయన కేంద్రం శిక్షిక లెక్కల రమ ను 8897393860 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలియజేశారు.